


చిత్తూరులో జెండావందనం



ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన



యాదమరిలో 155 అడుగుల జాతీయ జెండాతో ప్రగతి స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

ముువ్వన్నెల రెపరెపలు

ముువ్వన్నెల జాతీయ పతకాలు వాడవాడలా రెపరెపలాడాయి. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులను స్మరించుకుంటూ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.జిల్లా కేంద్రమైన చిత్తూరులో మంత్రి సత్యకుమార్ జెండా ఎగురవేసి కూటమి ప్రభుత్వంలో సంక్షేమ,ప్రగతి ఫలాలను వివరించారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారిని సత్కరించడంతో పాటు విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.



అమల్లోకి హామీలు

● స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి సత్యకుమార్

చిత్తూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ చెప్పారు. చిత్తూరు పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దిన వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు.గత ఏడాది సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీలను నెరవేర్చామన్నారు. తల్లికి వందనం పథకం అమలులో భాగంగా జిల్లాలోని 2,23,201 మంది విద్యార్థులకు రూ.335 కోట్లు వారివారి తల్లుల బ్యాంకు ఖాతాలకు జమ చేశామన్నారు. జిల్లాలోని 205,753 రైతు కుటుంబాలకు రూ.103 కోట్ల అన్నదాత సుఖీభవ నిధులు.. 176,441 మందికి రూ.34 కోట్ల పీఎం కిసాన్ నిధుల్ని జమ చేశామన్నారు. జిల్లాలో విస్తారంగా సాగులో ఉన్న తోతాపురి రకం మామిడి కాయలకు డిమాండ్ లేకపోవడంతో ధర పతనమైందని, దీంతో కిలోకు రూ.4 చొప్పున మొత్తం 49 వేల మంది రైతులకు రూ.140 కోట్లను ప్రభుత్వం రాయితీగా అందించిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమల్లోకి తెచ్చామన్నారు.334795 మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూలై వరకు బ్యాంకు ఖాతాలకు రూ.28.56 కోట్లను జమ చేశామని వివరించారు.చిత్తూరు, పలమనేరు, పుంగనూరు, నగరి, కుప్పం ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసి పేదల కడుపు నింపుతున్నామన్నారు.అత్యంత వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవడానికి తీసుకొచ్చిన పీ4 విధానంలో భాగంగా జిల్లాలో 42,852 బంగారు కుటుంబాలను గుర్తించామని, వారిని దత్తత తీసుకోవడానికి 3640 మంది మార్గదర్శులు ముందుకొచ్చారన్నారు.ఈ ఏడాది ఏప్రిల్ నుంచి 765 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు రూ.125 కోట్లతో ఏర్పాటై 3386 మందికి ఉపాధి కల్పించాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 932 దరఖాస్తులకు లైసెన్సులు మంజూరు చేశామని తెలిపారు.చేనేత కార్మికులకు అండగా ఉచిత కరెంటుకు ఉత్తర్వులు జారీ చేశామన్నారు.కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో భాగంగా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో తీసుకొచ్చిన పరిశ్రమలతో 62వేల ఉద్యోగావకాశాలు లభించనున్నాయన్నారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు, వృత్తిలో ప్రతిభ చూపిన ఉద్యోగులకు మంత్రి సత్యకుమార్ ప్రశంసా పత్రాలను అందించారు.ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్,కలెక్టర్ సుమిత్‌కుమార్,ఎస్పీ మణికంఠ, జేసీ విద్యాధరి, డీఎఫ్‌వో భరణి తదితరులు పాల్గొన్నారు.



కలరిపయట్టు ప్రదర్శన





పుంగనూరు సమీపంలోని ఓ బావిలో చేత జాతీయ పతాకాన్ని ధరించి శవాసనం వేసిన బీజేపీ నాయకుడు అయూబ్‌ఖాన్

రూ.498 కోట్ల ఆస్తుల పంపిణీ

చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): చిత్తూరులో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో వివిధ శాఖల ద్వారా 498.59 కోట్ల ఆస్తులను మంత్రి సత్యకుమార్ , కలెక్టర్ సుమిత్ కుమార్ పంపిణీ చేశారు.పోలీసు పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖలు స్టాళ్లను మంత్రి సందర్శించారు.డీఆర్‌డీఏ- బ్యాంకు లింకేజ్ ద్వారా 2,277 స్వయం సహాయక సంఘాల్లోని 20,493 మంది మహిళలకు రూ.286.38 కోట్ల విలువ చేసే మెగా చెక్‌ను అందజేశారు. శ్రీనిధి పథకం కింద 3007 స్వయం సహాయక సంఘాల్లోని 12,998 మంది మహిళలకు రూ.101.51 కోట్ల మరో మెగా చెక్ అందజేశారు. మెప్మా-బ్యాంకు లింకేజ్ ద్వారా 732 స్వయం సహాయక సంఘాల్లోని 7320 మంది మహిళలకు రూ.102.86 కోట్ల చెక్‌ను అందజేశారు. ఉద్యాన శాఖ-ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా వ్యవసాయంలో బిందు, తుంపర్ల సేద్యం కోసం 795మంది రైతులకు రూ.7.83 కోట్ల విలువ చేసే పరికరాలు అందజేశారు. ఏడీడీడబ్ల్యు ద్వారా 40 మందికి రూ.1.90 లక్షల విలువ చేసే ఉపకరణాలు, జిల్లా గిరిజన సంక్షేమం కింద 22 మందికి 22ఎకరాల అటవీ భూమికి పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేశారు. ఉద్యానశాఖ స్టాల్‌కు మొదటి బహుమతి లభించగా, పట్టు పరిశ్రమ శాఖ స్టాల్‌కు రెండో బహుమతిని మంత్రి, కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు అందజేసి ప్రశంసించారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు : విధి నిర్వహణలో ప్రతిభ కనపరచిన 343మంది అధికారులకు, ఉద్యోగులకు చిత్తూరులో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి సత్యకుమార్ , కలెక్టర్ సుమిత్ కుమార్ మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.వీరిలో పోలీసు శాఖకు చెందిన వారు 95మంది ఉండగా, మిగిలిన శాఖలకు చెందిన 248మంది అధికారులు, ఉద్యోగులు వున్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు, పలమనేరు మాజీ ఎమ్మెల్యే టీసీ రాజన్‌ను ఘనంగా సన్మానించి, సత్కరించారు.

వరసిద్ధుడి దర్శనానికి 4 గంటలు



ఐరాల(కాణిపాకం), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శుక్రవారం భక్తులతో కిక్కిరిసింది. ఉదయం నుంచే వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి వేలాదిగా తరలివచ్చారు. దాంతో స్వామి దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టింది. క్యూలైన్లలో భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా ఈవో పెంచలకిషోర్ పర్యవేక్షించారు. ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, ఆలయ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచితం....బస్సు ప్రయాణం

స్త్రీ శక్తి పథకానికి వేడుకగా ప్రారంభోత్సవం





గుర్తింపుకార్డులను చూసి మహిళలకు టికెట్లిస్తున్న మంత్రి సత్యకుమార్ - అగరంపల్లె వద్ద బస్సుకు పచ్చజెండా ఊపుతున్న మంత్రి సత్యకుమార్

చిత్తూరు అర్బన్/ఐరాల(కాణిపాకం), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): సూపర్‌సిక్స్ హామీల్లో ఒకటైన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం సాయంత్రం చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్‌లో మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు.ప్రత్యేకంగా అలకరించిన రెండు ఆర్టీసీ బస్సుల్లో పలువురు మహిళలతో కలసి మంత్రి సత్యకుమార్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్,చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మేయర్ అముద,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ తదితరులు చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి కాణిపాకం వెళ్లారు. వరసిద్ధుడిని దర్శించుకుని బస్సులకు పూజలు చేయించారు. ఐరాల మండలంలోని అగరంపల్లె ఆర్చి వద్ద మరోసారి ఆర్టీసీ బస్సును మంత్రి ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు మురళీమోహన్, జగన్మోహన్‌లతో కలిసి ప్రారంభించారు.అనంతరం తిరిగి చిత్తూరుకు బస్సుల్లోనే చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని చెప్పారు.చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, జడ్పీటీసీ సుచిత్ర, టీడీపీ మండల అధ్యక్షుడు హరిబాబు నాయుడు, నియోజకవర్గ పోల్‌మేనేజ్‌మెంట్ కన్వీనర్ గిరిధర్‌బాబు, మాజీ జడ్పీటీసీ లత, కాణిపాక ఆలయ మాజీ చైర్మన్ మణినాయుడు, నాయకులు మధుసూదనరావు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



టమోటాకు దొంగల బెడద!

సోమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): టమోటా ధరలు ఊహించని స్థాయికి చేరుకోవడంతో చిల్లర దొంగల బెడద వీడడంలేదు. 15 కిలోల బాక్సు రూ.700 లకు చేరుకోవడంతో రైతులు పొలాల వద్ద జాగారం చేస్తున్నారు. గురువారం నవీన్ పొలంలో టమోటాలు కోసి రాత్రి పొలం వద్దనే 20 బాక్సులు ఉంచాడు. శుక్రవారం ఉదయం పలమనేరు మార్కెట్‌కు తరలించడానికి వెళ్లగా మూడు బాక్సులు అదృశ్యమయ్యాయి. అలాగే కందూరు - సోమల మార్గంలోని పలు టమోటా తోటల్లో చిల్లర దొంగలు పడి టమోటాలను కోసుకెళ్లినట్లు బాధిత రైతులు వాపోయారు. మద్యానికి బానిసలైన కొందరు రాత్రి వేళల్లో పంటను కోసేస్తున్నారు. చోరీ చేసిన టమోటాలను సదుం, చౌడేపల్లె సమీపంలోని హోటళ్లకు తక్కువ ధరకే అమ్మేస్తున్నట్లు బాధిత రైతులు తెలిపారు. ఓ వైపు అడవి పందులు.. మరో వైపు చిల్లర దొంగలతో టమోటా రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.



ప్రతిభకు ప్రశంసలు

చిత్తూరులో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలందు కుంటున్న ఫుడ్స్అండ్ఇన్ ఫ్యాక్టరీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, కుప్పం ఆర్డీవో శ్రీనివాసరాజు, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి టి.జయరాజ్, జిల్లా టూరిజం అధికారిణి పి.గౌరి, సేవా పతకం అందుకుంటున్న ఏఎస్పీ రాజశేఖర రాజు, కమ్యూనికేషన్స్ ఏఎస్పీ జి.దేవరాజులు నాయుడు, డీఎస్పీ బి.పార్థసారథి, ఏఆర్ డీఎస్పీ బి.చిన్ని కృష్ణ, డీఎస్పీ పి.మహబూబ్ బాషా, ఎస్బీ సీఐ ఎం.మనోహర్, సీఐ శ్రీధర్నాయుడు, హెడ్ కానిస్టేబుళ్లు ఎం.కె.మునిరత్నప్ప, ఎం.సురేష్కుమార్, ఎస్.నీమతుల్లా, ఎం.బాలాజి, ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎల్.మణిగండన్, ఆర్.శివానంద కిషోర్



ప్రథమ బహుమతి పొందిన విజయం పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



ద్వితీయ బహుమతి పొందిన ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

స్వాతంత్ర్య దిన వేడుకల్లో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

చిత్తూరు కల్చరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మహిళల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపుతూ మానసిక స్థైర్యం పెంచేలా కడపకు చెందిన బృందం చేసిన కత్తి, కలరి పట్టు, కత్తి సాము వంటి ప్రాచీన విద్యల ప్రదర్శన అబ్బురపరిచింది. 'ఆయారే శుభ్దిన్..' గీతానికి చిత్తూరు విజయం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. సైసైసై సయ్యారే.. అంటూ ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, చిత్తూరు విద్యార్థుల నృత్య ప్రదర్శన, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ చిత్తూరు వారి ఆదివాసి.. సాంస్కృతిక గీతానికి చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పుణ్యభూమి నా దేశం నమో నమామి అంటూ క్యాంఫర్డ్ స్కూల్, వందే మాతరం పాటకు లిటిల్ ఫ్లవర్ స్కూల్, సునో గోరు సే.. దునియా వాలా అనే గీతానికి చిత్తూరు రెయిన్బో స్కూల్ విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఝాన్సీ రాణి స్ఫూర్తితో తిరుపతి ఎస్వీయూ విద్యార్థినులు చేసిన మూకాభినయ వీరనారీ ప్రదర్శన, కేరళ వాయిద్యాల మోత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమ ప్రతిభ చూపిన విజయం విద్యార్థుల నృత్యానికి ప్రథమ స్థానం దక్కగా, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరికి ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రశంసాపత్రాలు అందజేసి.. అభినందించారు.

సాహిత్యం, పర్యాటక, సామాజిక రంగాల ప్రతినిధులకు అవార్డులు



మంత్రి నుంచి వార్డులు స్వీకరిస్తున్న హరినాయుడు, దక్షిణామూర్తి, పద్మనాభనాయుడు

చిత్తూరు కల్చరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సాంఘిక, సామాజిక, సాంస్కృతిక, పర్యాటక రంగాల ప్రతినిధులకు మంత్రి సత్యప్రసాద్ యాదవ్ శుక్రవారం అవార్డులు ప్రదానం చేశారు. సాహిత్యం, కళలు సేకరణ వారధి కింద హరినాయుడికి, పర్యాటక రంగంలో దక్షిణామూర్తికి, సాంఘిక, సామాజిక సేవలకుగాను పద్మనాయుడికి చిత్తూరులో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో అవార్డులను అందజేశారు.

నాయుని చంద్రశేఖర మూర్తికి ప్రశంసాపత్రం



మంత్రి సత్యకుమార్చే ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న విజయవాణి సంస్థల అధినేత నాయుని చంద్రశేఖర మూర్తి

చౌడేపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ పారిశ్రామికవేత్తగా చౌడేపల్లెకు చెందిన విజయవాణి సంస్థల అధినేత నాయుని చంద్రశేఖర మూర్తి శుక్రవారం ప్రశంసా పత్రం అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిత్తూరులో మంత్రి సత్యకుమార్, కలెక్టర్ సుమిత్కుమార్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు.

పలమనేరు ఏరియా ఆస్పత్రిలో అన్ని రకాల సేవలు

ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, ఎంపీ ప్రసాదరావు తదితరులు

పలమనేరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పలమనేరు ఏరియా ఆస్పత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని.. జిల్లా స్థాయి ఆస్పత్రిగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి అన్నారు. శుక్రవారం పలమనేరు ప్రభుత్వాస్పత్రిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటును ప్రారంభించి అన్ని వార్డులను పరిశీలించారు. అనంతరం జరిగిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. మొదట ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించిన అజెండాలో పొందుపరచిన 11 అంశాలకు వారు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని, రోగులపై సిబ్బంది మర్యాదపూర్వకంగా నడచుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం, బ్లడ్బ్యాంక్, ట్రామాకేర్ సేవలన్నీ అందుబాటులో ఉండేలా ఆసుపత్రిని అభివృద్ధి చేసుకుందామని.. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అనంతరం ఆస్పత్రిలోని సమస్యలను సూపరింటెండెంట్ మమతారాణి వారి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, చంద్రకళ, వైద్యులు సుబ్రహ్మణ్యంతోపాటు సూపర్బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, మున్సిపల్ కమిషనర్ ఎన్.వి. రమణారెడ్డి, డీఎస్సీ ప్రభాకర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా సనాతన ధర్మప్రచారం

● టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



గౌరవ వందనం స్వీకరిస్తున్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

తిరుపతి/తిరుపతి (కల్చరల్), ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరి భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా తిరుపతిలోని టీటీడీ ఏడీ భవనంలోని పరేడ్ మైదానంలో శుక్రవారం ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి, భద్రతా సిబ్బంది గౌరవవందనాన్ని స్వీకరించి ఉద్యోగులు, భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. టీటీడీలోని కొందరు అన్యమత ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టామని, వాళ్లకు స్వచ్ఛంద పదవీ విరమణ ఇచ్చేందుకు బోర్డు కూడా ఆమోదం తెలిపిందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో మరింత త్వరగా స్వామి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.టీటీడీ ఈవో శ్యామలరావు,అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, అదనపు సీవీఎస్వో శివకుమార్రెడ్డి, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

310 మందికి వెండి డాలర్లు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 41 మంది అధికారులు, 278 మంది ఉద్యోగులకు శ్రీవారి వెండి డాలర్తోపాటు ప్రశంసాప్రతాన్ని అందించారు. టీటీడీ విద్యాసంస్థల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్సీసీ విద్యార్థిని విద్యార్థులు గుర్రాలపై స్వారీ విన్యాసాలు, భద్రతాపరంగా జాగిలాల ప్రదర్శన అబ్బురపరిచాయి. అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు ఆసక్తికరంగా సాగాయి.

నేడు గౌతు లచ్చన్న జయంతి

చిత్తూరు అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కలెక్టరేట్లోని పాత గ్రీవెన్స్ హాలులో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యా సంవత్సరానికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదేళ్ల సర్వీసు ఉన్న హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు తమ ప్రతిపాదనలను ఈనెల 20వ తేదీలోపు డీవైఈవోలకు సమర్పించాలన్నారు. గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించరని సూచించారు.

విద్యుదాఘాతంతో ఎక్స్కవేటర్ డ్రైవర్ మృతి

● విద్యుత్తుశాఖ అధికారుల నిర్లక్ష్యమంటూ ధర్నా



సుబ్రహ్మణ్యం మృతదేహంతో ధర్నా చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

పుంగనూరు రూరల్, చౌడేపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఓ లారీలో ఎక్స్కవేటర్ తీసుకెళుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి ఎక్స్కవేటర్ డ్రైవర్ మృతి చెందాడు. వివరాలిలా.. శుక్రవారం చౌడేపల్లె మండలం కరణంవారిపల్లె నుంచి ఎక్స్కవేటర్ తీసుకెళ్లే సమయంలో వైర్లు తగలి అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం మాలేనత్తం పంచాయతీ టి.గొల్లపల్లెకు చెందిన కమ్మిరెడ్డి కుమారుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యంరెడ్డి (27) మృతి చెందాడు. విద్యుత్ తీగలు కిందనే ఉండటంతో ఈ ప్రమాదం జరిగిందని మృతదేహాన్ని పుంగనూరు విద్యుత్ ఈఈ కార్యాలయం వద్దకు తీసుకొచ్చి విద్యుత్శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సుబ్రహ్మణ్యం మృతి చెందాడని ఆరోపిస్తూ ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న పుంగనూరు సీఐ సుబ్బరాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ సమస్యతో ప్రజలకు ఇబ్బంది పడుతారని, చౌడేపల్లె పోలీసుస్టేషన్లో కేసు నమోదు చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

జిల్లా కోర్టు ఆవరణలో పౌరవైద్యశాల ప్రారంభం

చిత్తూరు లీగల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా కోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌరవైద్యశాలను జిల్లా జడ్జి అరుణసారిక శుక్రవారం ప్రారంభించారు. ఈ వైద్యశాలను కోర్టు సిబ్బంది, కక్షిదారులు, న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ ప్రథమ చికిత్సతోపాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తారని చెప్పారు. రోజూ ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వైద్యాధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఫస్ట్ ఏడీజే రమేష్, 9వ ఏడీజే శ్రీనివాస రావు, 8వ ఏడీజే శ్రీదేవి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మాధవి, 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శిరీష, 6వ జూనియర్ సివిల్ జడ్జి వెన్నెల, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శంకర్నాయుడు, ప్రధాన కార్యదర్శి సురేష్ రెడ్డి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గోపినాథ్ రెడ్డి, రవి రెడ్డి, లక్ష్మీపతి, స్వప్న, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



పౌరవైద్యశాలను ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి అరుణ సారిక

వ్యవసాయ, విద్యాశాఖ శకటాలకు బహుమతులు





వ్యవసాయ శాఖ శకటంతో సంప్రదాయ దుస్తుల్లో ఆ శాఖ ఉద్యోగులు - విద్యాశాఖ శకటం ముందు నడుస్తున్న అధికారులు



స్వాతంత్ర్య సమరయోధుడు, పలమనేరు మాజీ ఎమ్మెల్యే టీసీ రాజన్కు సత్కారం

చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దిన వేడుకల్లో శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. వ్యవసాయ,విద్యాశాఖ శకటాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి.సమీకృత, ప్రకృతి సేద్యం గురించి తెలియజేస్తూ వ్యవసాయ శాఖ శకటం,తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర, మెగా పీటీఎం తదితరాలను వివరిస్తూ విద్యాశాఖ శకటం ప్రదర్శనలో సాగాయి. నిఘా, ఇతర వ్యవస్థలను తెలియజేసే శకటాన్ని పోలీసు శాఖ ప్రదర్శించింది. మిస్ట్ బుల్లెట్, జీపు, ఐఆర్బీ బోట్, రెస్క్యూ టెండర్ వాహనంతో అగ్నిమాపక శకటాలను ఏపీ రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ - డిజిటల్ నెర్వ్ సెంటర్, 104, తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్, 108, ఐసీటీసీ వివరాలు తెలియజేసేలా వైద్యశాఖ , ఏనుగుల బెడదను కుంకీ ఏనుగుల ద్వారా అరికట్టడాన్ని తెలియజేస్తూ అటవీ శాఖ శకటం సాగింది.

విద్యార్థులకు అందుబాటులో శుద్ధజలం



శుద్ధజలం యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ తదితరులు

రామకుప్పం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం బాలుర ఉన్నత పాఠశాలలో మరమ్మతులు చేపట్టిన శుద్ధజల యంత్రాన్ని శుక్రవారం ఎంపీపీ సులోచన, వైస్‌ఎంపీపీ వెంకట్రామగౌడు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయుడు ధనుంజయ, టీడీపీ మండలాధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయరెడ్డి, నాయకులు చలపతి, చిన్నికృష్ణ, సీతాపతి, విశ్వనాథ్, రామ్మూర్తి, టీవీ రవి, సలాంసాబ్, గుర్రప్ప, రామకృష్ణప్ప, దయానంద, ఆంజి, బాలరాజు, సుబ్రీ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణతోనే జీవరాశుల మనుగడ



మొక్కలు నాటుతున్న ఎస్‌ఐ వెంకటమోహన్

రామకుప్పం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మొక్కల సంరక్షణతోనే జీవరాశుల మనుగడ సాధ్యమని రామకుప్పం ఎస్‌ఐ వెంకటమోహన్ తెలిపారు. శుక్రవారం రామకుప్పం బాలికోన్నత పాఠశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, స్థానికులకు మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ సీతాపతి, ఎఫ్‌బీవో సుబ్రహ్మణ్యం, ఎస్‌ఎంసీ చైర్మన్ కేశవరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు భగవద్గీత తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న టీడీపీ నేతలు

రామకుప్పం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం సింగసముద్రం పంచాయతీ జీడిమాకులపల్లెకు చెందిన గంగమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ సర్పంచ్ కృష్ణప్ప, వార్డుమెంబర్ శ్రీనివాసులు, టీడీపీ నేతలు సుబ్రహ్మణ్యంఆచారి, సనావుల్లా, బాలకృష్ణ, హనుమప్ప, శేఖర్, అశోక్‌లు గంగమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబసభ్యులకు పార్టీ తరపున రూ.8 వేలు ఆర్థికసాయం అందజేశారు.

బకాయి బిల్లుల చెల్లింపులకు కమిటీ ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షతో 2019 సంవత్సరానికి ముందు చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు నిలిపేసిందని.. పరిశీలించి పనులు చేసిన వారికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఓ కమిటీ ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. శుక్రవారం పలమనేరు ఆర్డీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధి హామీ అడిషనల్ పీడీ మల్లికార్జున, ఏపీడీ రవికుమార్, ఎంపీడీవోలు, ఏపీవోలు, సింగిల్ విండో చైర్మన్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మకు శాస్త్రోక్తంగా రాహుకాలాభిషేకాలు



అలంకరణలో బోయకొండ గంగమ్మ

చౌడేపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాలాభిషేకాలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆలయ ఈవో ఏకాంబరం జాతీయ జెండాను ఎగురవేశారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, గంధం, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు రాహుకాల పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ ఈవో అన్నదానం ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బంగారు తిరుత్తణిలో భరణి దీపోత్సవం



బంగారు తిరుత్తణి కొండపై పూజలు

సోమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సోమల బంగారు తిరుత్తణి కొండపై కొలువుదీరిన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భరణి దీపోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈనేపథ్యంలోనే ఆలయం వద్ద అగ్ని ప్రతిష్ఠ, దీక్షా హోమం, చండీ హోమం, కావడి పూజలు, గోపూజలు చేపట్టారు. ధర్మకర్త మేల్నాటి రఘుపతి, పద్మావతమ్మ కొండపై పుష్పకావళ్లతో మొక్కుబడులు చెల్లించుకున్నారు. స్వామి, అమ్మవార్లను ఊరేగించారు. కార్యక్రమాలను సుబ్రహ్మణ్యం, పూల మురళీ, రెడ్డి జనార్దన్ పర్యవేక్షించారు.

ఎన్నికల హామీలు నెరవేర్చడం

ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యం

పుంగనూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం చంద్రబాబునాయుడికే సాధ్యమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం పుంగనూరు ఆర్టీసీ డిపో ఆవరణలో మహిళలతో కలిసి స్త్రీశక్తి పథకంలో ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శమీపతి, నాయకులు మాధవరెడ్డి, సీవీరెడ్డి, పోలీసుగిరి, సుహేల్‌బాషా, రామకృష్ణమరాజు, ఇబ్రహీం, సుకుమార్, కవిత, షామీర్, గంగధర్, నౌషాద్, వెంకటరమణ, రాంబాబు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మృతి



రామ్‌చరణ్ (ఫైల్ ఫొటో)

పుంగనూరు రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి రామ్‌చరణ్ (15) శుక్రవారం మృతి చెందినట్లు పుంగనూరు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 2న పుంగనూరు మండలం భీమగానిపల్లె వద్ద జరిగిన ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో భీమగానిపల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు రామ్‌చరణ్ పూజగానిపల్లె ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ద్విచక్రవాహనంలో వెళుతూ మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో రామ్‌చరణ్ గాయపడి తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా సుబ్రహ్మణ్యుడి ఊంజల్ సేవ



ఊంజల్ సేవలో సుబ్రహ్మణ్యస్వామి

గుడుపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండంలోని గుడివంక కొండపై వెలసిన వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఊంజల్ సేవ నేత్రపర్వంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

బాలమురుగన్‌కు భక్తుల మొక్కులు



ప్రత్యేక అలంకణలో బాలమురుగన్ స్వామి

గుడుపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని యామిగానిపల్లె బాలమురుగన్ స్వామి దేవాలయంలో ఆడి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉదయం అర్చకులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు తేరును వీపునకు తాళ్లతో గుచ్చుకొని లాగుతూ, కావళ్ల మోస్తూ, దవడకు శూలం గుచ్చుకొని చుట్టుపక్కల గ్రామాల నుంచి భజనలు చేస్తూ ఆలయ ప్రాంగణానికి చేరుకొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహకాలు



నగదు బహుమతులు అందుకున్న విద్యార్థులు

కల్లూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 500 మార్కులకు పైన సాధించిన 10 మంది విద్యార్థులకు శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థి, దాత శంకర్‌పిళ్లై చేతుల మీదుగా రూ. 30 వేలు నగదు బహుమతులు అందజేసినట్లు పాఠశాల హెచ్‌ఎం శ్రీవాణి తెలిపారు. విద్యార్థులు పోటీ పడి చదవాలని సూచించారు. సర్పంచ్ షుకూర్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ అష్రఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి సంఘ నాయకుడు సుకుమార్‌బాబు

పుంగనూరు రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని వాల్మీకి, బోయ కులసంఘ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బీఎంఎస్ క్లబ్ ఆవరణలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వాల్మీకి, బోయ కులసంఘ నాయకుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు బోయ, వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడానికి తమ వంతు కృషి చేస్తామని నమ్మించి మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘనాయకులు సురేశ్, సుకుమార్ బాబు, అద్దాల నాగరాజ, భాస్కర్, సుబ్రహ్మణ్యం, శంకరప్ప, జయచంద్ర, నరసింహులు, మునిస్వామి, శ్రీనివాసులు, గంగులప్ప, చిన్నా, రెడ్డెప్ప, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

చౌడేపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను టీడీపీ నాయకులు అందించారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 2024-25 విద్యాసంవత్సరంలో పదో తరగతితో మొదటి ర్యాంకు రాహుల్, రెండో ర్యాంకు జానకి, మూడో ర్యాంకు దివ్యశ్రీ సాధించడంతో వారి తల్లిదండ్రులకు మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి రూ.5 వేలు, మూడో బహుమతి రూ.2 వేలును టీడీపీ నాయకులు భాస్కర్‌నాయుడు జ్ఞానశేఖర్ నాయుడు, కుమార్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంగాధర్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తితో మహిళా సాధికారత





కుప్పంలో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల తదితరులు, రొంపిచెర్లలో మహిళలతో మాట్లాడుతున్న చల్లా బాబు

కుప్పం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్త్రీ శక్తితో మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పం ఆర్టీసీ డిపోలో శుక్రవారం సాయంత్రం స్త్రీ శక్తి పథకాన్ని ఆయన ప్రారంభించారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారు. వారితో కలిసి ఎమ్మెల్సీ బస్సులో ప్రయాణించారు. అంతకు ముందు ఆర్టీసీ డిపోలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుతున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్న తీరుపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయన్నారు. అందులో భాగంగానే స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కడా పీడీ వికాస్ మర్మత్, రెస్కో చైర్మన్ వీజీ.ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, టీడీపీ కుప్పం మున్సిపల్, మండల అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్ కుమార్, టీటీడీ పాలక మండలి సభ్యుడు వైద్యం శాంతారాం, మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఇతర ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ డీఎం టీకే.స్వామి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

● **రొంపిచెర్ల:** ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాన్ని స్త్రీ శక్తి పథకాన సీఎం చంద్రబాబు అమలు చేస్తూ మహిళల పక్షపాతిగా నిలిచారని పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రొంపిచెర్ల బస్టాండులో మహిళలకు ఉచిత బస్సును ప్రారంభించారు. మహిళలను ఎక్కించుకొని గానుగచింత రోడ్డు మార్గంలో నడిపారు. రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, రాష్ట్ర ఎస్సీసెల్ ముల్లంగి రమణ, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, మురళీ, ఇమ్రాన్‌ఖాన్, షేక్ కరీముల్లా, గౌస్‌పీర్‌ఖాన్, రఘునాధ, చెంగల్‌రెడ్డి, అమరనాథరెడ్డి, మదనమోహన్‌రెడ్డి, తులసీరాం, రామమూర్తి పాల్గొన్నారు.



కుప్పం కడా కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్సీ, కడా పీడీ తదితరులు



పలమనేరు ఆస్పత్రిలో గాంధీజీకి ఎమ్మెల్యే నివాళి





పుంగనూరులో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కోర్టులో న్యాయమూర్తి

సమాజ సేవలోనే దేశభక్తి

● ఘనంగా ఊరూరా స్వాతంత్ర్య దినోత్సవం



ద్రావిడలో విశ్వవిద్యాలయంలో జెండా వందనం చేస్తున్న వీసీ



పెద్దపంజాణి తహసీల్దారు కార్యాలయంలో జెండా వందనం



రొంపిచెర్లలో వంద మీటర్ల జాతీయ పతాకంతో విద్యార్థుల ర్యాలీ

కుప్పం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మనం చేసే సమాజ సేవలోనే దేశభక్తి నిబిడీకృతమై ఉందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడా పీడీ వికాస్ మర్మత్ అన్నారు. కడా కార్యాలయంలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో రెస్కో చైర్మన్ వీజీ.ప్రతాప్, ఆర్డీవో శ్రీనివాసరాజు పాల్గొన్నారు. పీఈఎస్ వైద్య విద్యాలయంలో ఆస్పత్రి సూపరింటెండెంటు సుబ్రహ్మణ్యకుప్పం ఇంజినీరింగ్ కళాశాల, అనుబంధ విద్యా సంస్థల్లో బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ.నాగరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ద్రావిడ విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వీసీ ఆచార్య దొరస్వామి ఆధ్వర్యంలో ద్రావిడ వర్సిటీలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. కుప్పం, రామకుప్పం, శాంతి పురం, గుడుపల్లె మండలాల్లో జెండా పండుగలను ఘనంగా జరుపు కున్నారు.

● **పుంగనూరు:** పుంగనూరు కోర్టు ఆవరణలో న్యాయమూర్తి షేక్ ఆరీఫా, మున్సిపల్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ చేపట్టారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

● **పలమనేరు:** పలమనేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలమనేరు ప్రభుత్వాస్పత్రిలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మహాత్మాగాంధీకి నివాళలర్పించారు.



సదుం సీహెచ్‌సీలో జెండా వందనం చేస్తున్న వైద్యాధికారి ప్రసాద్ రాజు



కల్లూరు మసీదు వద్ద జెండాను ఆవిష్కరించిన ముస్లిం సోదరులు



పలమనేరులోని వాణి విద్యాశ్రమం పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు



రామకుప్పం మండల సచివాలయంపై పతాకావిష్కరణలో అధికారులు



చౌడేపల్లె ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జెండా వందనం



బైరెడ్డిపల్లె మండలం పెద్దచెల్లారగుంట ఉన్నత పాఠశాలలో విన్యాసాలు

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

పుంగనూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ అవార్డులు అందజేశారు. శుక్రవారం చిత్తూరులో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠలతో కలిసి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. పుంగనూరు మండలం అడవినాథునికుంటకు చెందిన ప్రొఫెసర్ కె.వెంకటరెడ్డికి విద్యావిభాగంలో ఎక్సలెన్సీ అవార్డు కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రకటించారు. శుక్రవారం విజయవాడలో కార్యక్రమానికి హాజరు కావడానికి వెళ్లడంతో ఆయన కుమార్తె డాక్టర్ సుజన చిత్తూరులో మంత్రి సత్యకుమార్ నుంచి అవార్డు అందుకున్నారు. అలాగే పుంగనూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ టి.విజయభాస్కర్‌రెడ్డి ఉత్తమ వార్డెన్‌గా మంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. పుంగనూరు ఏపీఎస్పీడీసీఎల్ ఏడీఈ పి.శ్రీనివాసులు ఉత్తమ అధికారిగా చిత్తూరు ఎస్ఈ ఎస్.ఇస్మాయిల్ అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.

● **రామకుప్పం:** రామకుప్పం మండలంలో ఉపాధి హామీ పథకంలో ఈసీగా పని చేస్తూ ఇన్‌చార్జి ఏపీవోగా గణేష్, మండలంలో ఎస్బీ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వినోద్‌లు శుక్రవారం చిత్తూరులో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో కలెక్టరు సుమిత్ కుమార్ సమక్షంలో మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

● **పలమనేరు:** స్వాతంత్ర్య దినోత్సవ వేడకల్లో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ నుంచి పలమనేరు తహసీల్దార్ ఇన్నసాథన్, పలమనేరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న డి.ముజుమిల్, పారిశుధ్య కార్మికుడు టి.వెంకటేష్ ప్రశంసాపత్రాలు అందుకొన్నారు.

● **కల్లూరు:** వాటర్‌షెడ్ పథకంలో ఉత్తమ సేవలందించిన పులిచెర్ల వాటర్ షెడ్ పథకం పీవో తేజశ్విని శుక్రవారం ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సమక్షంలో పీవో తేజశ్విని ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పీవో తేజశ్వినిని డ్వామా పీడీ రవికుమార్ అభినందించారు.

● **సదుం:** సదుం మండలంలోని బూరగమంద, కంభంవారిపల్లె వీఆర్వోలు వీఆర్వోలు బాలాజీ, పి.జ్యోతి, ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనరసయ్యలు శుక్రవారం ఆర్డీవో భవాని చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

● **బైరెడ్డిపల్లె:** బైరెడ్డిపల్లె ఎంపీడీవో రాజేంద్ర బాలాజీకి ఉత్తమసేవాపురస్కారం లభించింది. మండలంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా శుక్రవారం చిత్తూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్రమంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.



ప్రశంసాపత్రాలు అందుకున్న సదుం అధికారులు బాలాజీ, పి.జ్యోతి, లక్ష్మీనరసయ్య



పులిచెర్ల : ప్రశంసాపత్రం అందుకుంటున్న పీవో తేజస్విని





ప్రశంసాపత్రం అందుకుంటున్న గణేష్, వినోద్



అవార్డు అందుకుంటున్న పుంగనూరు ఏడీఈ శ్రీనివాసులు





సుజన, వార్డెన్ విజయభాస్కరరెడ్డి



పలమనేరు తహసీల్దారు ఇన్నసాథన్



పురస్కారం అందుకుంటున్న ఎంపీడీవో రాజేంద్ర బాలాజి

వైసీపీ అరాచకాలు తట్టుకోలేకే టీడీపీకి పట్టం

● రాష్ట్ర ప్రభుత్వ విప్ థామస్


గంగాధర నెల్లూరులో ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ థామస్

గంగాధరనెల్లూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకుల అరాచకాలు తట్టుకోలేకే పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజలు టీడీపీ అభ్యర్థులకు పట్టం కట్టారని ప్రభుత్వ విప్ థామస్ అన్నారు. గంగాధరనెల్లూరు ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో ఉపాధి హామీ పథకం మెటీరియల్ వర్క్ అండ్ వేజ్ పేమెంట్స్ నిధులు విడుదల పంపిణీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు రూ.2.30 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు. నియోజకవర్గంలో ఇంకా బిల్లులు పెండింగ్ ఉంటే తన దృష్టికి తెస్తే విడుదల చేయిస్తానన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద చిత్తూరు - పుత్తూరు రహదారిపై ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించిన బస్సును అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. మహిళలకు సీఎం చంద్రబాబు ఎంతో గౌరవం ఇస్తారనే దానికి స్త్రీ శక్తి పథకమే నిదర్శమని స్పష్టం చేశారు. అనంతరం మహిళలతో కలిసి బస్సులో ఆయన కొంతదూరం ప్రయాణించారు. పెనుమూరు ఏఎంసీ చైర్మన్ ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు, సింగిల్‌విండ్ సొసైటీ త్రీమెన్ కమిటీ చైర్మన్ మోహన్‌నాయుడు, టీడీపీ నాయకులు శ్రీధర్‌యాదవ్, కార్వాల అరుణ, స్వామిదాస్, చెంగల్రాయయాదవ్, జయశంకర్‌నాయుడు, రుద్రయ్యనాయుడు, లోకనాథరెడ్డి, కామసాని కోదండరెడ్డి, దేవపల్ని కిరణ్‌నాయుడు, జ్యోతియాదవ్, వినోద్ నాయుడు, జీవరత్నం, అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంస


ఎస్ఈ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఏడీఈ చంద్రబాబు

వెదురుకుప్పం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం ట్రాన్స్‌కో ఏడీఈ చంద్రబాబు ఉత్తమ సేవలకుగాను ప్రశంసాపత్రాన్ని చిత్తూరులో ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్, ఈఈ సురేష్‌కుమార్ ద్వారా శుక్రవారం అందుకున్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి వారసుడికి సన్మానం



గంగాధరనెల్లూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వీరకనెల్లూరుకు చెందిన నారాయణరెడ్డి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని ఎంపీడీవో లోకేష్ తెలిపారు. ఆయన వారసుడు రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ విశ్వనాథరెడ్డిని శుక్రవారం వారింట్లోనే సన్మానించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

'టీడీపీతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి'

పూతలపట్టు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): టీడీపీ హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని చిత్తూరు పార్లమెంటు పార్టీ అధికారప్రతినిధి గంగారపు గోపి అన్నారు. ముత్తిరేవుల పంచాయతీ ఆర్వీఎస్ హాస్పిటల్ నుంచి నయనపల్లె వరకు రూ.39లక్షల నిధులతో మంజూరైన రోడ్డు పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. పూతలపట్టు సింగిల్‌విండో అధ్యక్షుడు జగన్నాథం, టీడీపీ నాయకులు మధు, రామమూర్తి నాయుడు, రాజేష్, నరసింహులు, కొత్తపల్లి బాబు, గోవర్దన్, బబ్లూ, నరేష్, లవకుమార్, పూర్ణ, శేషాద్రి నాయుడు, ప్రతిభ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'భరణి' పూజలు

చిత్తూరు కల్చరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గిరింపేట చెంగల్రాయ కొండ వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆడికృత్తిక వేడుకల్లో భాగంగా 'భరణి' పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండను ఎక్కే మెట్లకు పసుపు రాసి, కుంకుమ అద్దారు. అధిక సంఖ్యలో భక్తులు కావళ్ల సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో వెంకట సుబ్బారెడ్డి పర్యవేక్షించారు. ఉత్సవాల ధర్మకర్త పూల సుబ్రహ్మణ్యం నాయుడు, అర్చకుడు పద్మనాభ గురుకుల్ పాల్గొన్నారు.

విద్యాసామగ్రి వితరణ

శ్రీరంగరాజపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎగువ ముద్దికుప్పం మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, అంగన్‌వాడీ చిన్నారులకు స్పిక్ ఫర్టిలైజర్ లిమిటెడ్ కంపెనీవారు బ్యాగ్‌లు, నోట్ బుక్స్ వితరణ చేశారు. రాయలసీమ ఎగ్జిక్యూటివ్ (మార్కెటింగ్) గణేష్, రీజనల్ మేనేజర్ గంగాధరం, సర్పంచ్ గిరి, ఎంపీటీసీ సిద్దయ్య, కిషన్‌రెడ్డి, వెంకటేష్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆడికృత్తిక ఉత్సవాలు


ఉత్సవర్ల వద్ద ఈవో కృష్ణ నాయక్ తదితరులు

వెదురుకుప్పం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం కుమారగిరి కొండపై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం భరణి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవర్లను ఊరేగించారు. ఆలయ ఈవో కృష్ణనాయక్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాగా, ఆలయ పరిసరాలు, స్కంద పుష్కరిణి తదితర ప్రాంతాలను నగరి డీఎస్పీ అజీజ్ పరిశీలించారు. పోలీసులకు, ఆలయ ఈవోకు సూచనలిచ్చారు. కార్వేటినగరం సీఐ హనుమంతప్ప ఉన్నారు.

సమాచార హక్కు చట్టంపై సదస్సు

నగరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టంపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని నగరి పీఏసీఎస్ సీఈవో తులసిపిళ్లై అన్నారు. కార్యాలయంలో చైర్మన్ బాలాజి అధ్యక్షతన శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. డైరెక్టర్లు జవహర్‌రెడ్డి, ఐవీ నాయుడు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆర్థిక సాయం

గుడిపాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నారగల్లు జడ్పీహైస్కూల్‌లో విద్యాశక్తి పథకం కింద ఆరు నుంచి పదో తరగతి వరకు ప్రతిభ చూపిన విద్యార్థినులకు రూ.6వేల ఆర్థిక సాయాన్ని కెనరా బ్యాంకు చిత్తూరు బ్రాంచి మేనేజర్ గుణరాజు శుక్రవారం అందజేశారు. జీజేఎం చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు చెన్నకేశవులు నాయుడు, హెచ్‌ఎం దుర్వాసులు, టీచర్లు పాల్గొన్నారు.

ప్లేట్లు, షూ స్టాండ్ల వితరణ

వెదురుకుప్పం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మండలం గాజంకి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అక్కడే చదువుతున్న ఇద్దరు విద్యార్థులు తమ పుట్టిన రోజు సందర్భంగా ప్లేట్లు, షూ స్టాండ్లను శుక్రవారం వితరణ చేశారు. ప్లేట్ల స్టాండ్‌ను అర్జున్, అంకమ్మల కుమార్తె ప్రియ, షూ స్టాండ్‌ను కృష్ణన్, శోకమ్మల కుమార్తె మోక్షిత అందజేశారు. హెచ్‌ఎం కె.రూప, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేవళంపేటకు పీహెచ్‌సీ మంజూరు చేయండి


మంత్రి సత్యకుమార్‌కు వినతిపత్రమిస్తున్న టీడీపీ నేతలు

వెదురుకుప్పం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేవళంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) మంజూరు చేయాలని చిత్తూరులో శుక్రవారం మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కి టీడీపీ నాయకులు వినతిపత్రమిచ్చారు. వీరిలో తెలుగు యువత నేత బాష్యం సతీష్‌నాయుడు, ఎస్సీ సెల్ జీడీనెల్లూరు ఉపాధ్యక్షుడు మరకాలకుప్పం సుధాకర్ తదితరులున్నారు.

వైభవంగా 'అర్జున తపస్సు'

యాదమరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాశిరాల గ్రామంలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా అర్జున తపస్సు ఘట్టాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కె.కొత్తూరు గ్రామస్తులు పత్తిపాటి కేశవులు నాయుడు, రాజేంద్ర నాయుడు, భగవతి, హేమలత ఆధ్వర్యంలో పాండవుల విగ్రహాలకు పూజలు నిర్వహించారు.

త్రివర్ణ పతాక రెపరెపలు




నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న మేయర్ అముద - కలెక్టర్, ఎస్పీ క్యాంపు కార్యాలయాల్లో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ

చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండావందనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాజకీయ పార్టీల కార్యాలయాల్లోనూ జాతీయ జెండాను ఎగురవేశారు. చిత్తూరులోని విజయం సీబీఎస్ఈ పాఠశాల, బృందావన్ సీనియర్ సెకండరీ స్కూల్‌లో వేడుకలు జరిగాయి.


విజయం సీబీఎస్ఈ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ప్రసంగిస్తున్న విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ శైలజమూర్తి


కాణిపాకం పంచాయతీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్


బృందావనం స్కూల్‌లో..

ఐరాల: కాణిపాకం పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మురళీమోహన్, కాణిపాకం ఆలయ కార్యాలయ భవనంపై ఈవో పెంచలకిషోర్ జాతీయ జెండాను ఎగురవేశారు. టీడీపీ నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు కల్చరల్: జిల్లా దేవదాయశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనరు చిట్టెమ్మ జాతీయ పతాకం ఎగుర వేశారు. చర్చివీధిలోని చర్చిలో, బజారువీధిలోని చిన్న మసీదులో జెండా వందనం చేశారు.

చిత్తూరు అర్బన్: కలెక్టర్, ఎస్పీ క్యాంపు కార్యాలయాల్లో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ జాతీయ జెండాను ఎగురవేశారు. సిబ్బంది పాల్గొన్నారు. ● నగరపాలక కార్యాలయంలో జాతీయ జెండాను మేయర్ అముద ఆవిష్కరించారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్, కమిషనర్ నరసింహ ప్రసాద్, ఏసీ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.


టీడీపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న నాయకులు

చిత్తూరు సిటీ: టీడీపీ జిల్లా కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, నేతలు కోదండ యాదవ్, త్యాగరాజన్, జయచంద్ర నాయుడు, శ్రీధర్ యాదవ్, సుబ్రి, బాబు నాయుడు, అశోక్ ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ● వేలూరు రోడ్డులోని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో డీసీ విజయశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈఎస్ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న జిల్లా జడ్జి అరుణ సారిక

జిల్లా కోర్టు ప్రాంగణంలో..

చిత్తూరు లీగల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): చిత్తూరుజిల్లా కోర్టు ప్రాంగణంలో శుక్రవారం స్వాతంత్ర్య దిన వేడుకలను జిల్లా జడ్జి అరుణ సారిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తులు రమేష్, శ్రీనివాసరావు, శ్రీదేవి, పద్మజ, మాదవి, శిరీష, వెన్నెల, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయుడు, కార్యదర్శి సురేష్‌రెడ్డి, పలువురు న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.


నగరిలోని నారాయణ పాఠశాలలో..

నగరి: నగరి జూనియర్ మేజిస్ట్రేట్ కోర్టులో న్యాయమూర్తి జానకి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. నారాయణ పాఠశాలలోనూ వేడుకలు జరిగాయి.

శ్రీరంగరాజపురం: ప్రజల శ్రేయస్సే టీడీపీ లక్ష్యమని ప్రభుత్వ విప్ థామస్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. టీడీపీ, జనసేన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


ఎస్ఆర్‌పురంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న విప్ థామస్





నగరి జూనియర్ మేజిస్ట్రేట్ కోర్టులో జెండావందనం చేస్తున్న న్యాయమూర్తి జానకి తదితరులు - వరసిద్దుడి ఆలయ కార్యాలయ భవనం వద్ద జెండా వందనం చేస్తున్న ఈవో పెంచలకిషోర్, సిబ్బంది - జెండా వందనం చేస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ - పెనుమూరులోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఏఈ తులసిప్రసాద్

ప్రతిభకు ప్రశంస













చిత్తూరు పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి సత్యకుమార్, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ ద్వారా ప్రశంసాపత్రాలు అందుకున్న సీఐలు పి.ఉమామహేశ్వర్‌రావు (సీసీఎస్, చిత్తూరు) - కె.శ్రీనివాసులు (బంగారుపాళ్యం)- కె.శ్రీనివాసంతి (జీడీనెల్లూరు) - జి.గోపాల్, ఆర్ఎస్ఐ, డీఏఆర్, చిత్తూరు - ఎస్ఐలు ఎ.అనిల్ కుమార్, (ఎస్‌బీ, చిత్తూరు) - చిన్నరెడ్డెప్ప (పాలసముద్రం), సుమన్ (ఎస్ఆర్‌పురం) - ఆర్.వాసుదేవన్ (ఏవో, కలెక్టరేట్) - కె.బ్యూలా (సూపరింటెండెంట్, కలెక్టరేట్)- ఎన్.జయప్రకాష్ (సీసీ, కలెక్టర్) - టి.సౌందర్ రాజన్ (ఏఎస్‌వో, చిత్తూరు)

'భరణి' కావళ్లు


పాలసముద్రంలో పుష్ప కావళ్లతో గ్రామస్తులు

విజయపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భక్తులు సుబ్రహ్మణ్యేశ్వరుడికి శుక్రవారం 'భరణి' కావళ్ల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు రామగిరి, తిరుత్తణి ఆలయాలకు తరలివెళ్లారు.

పాలసముద్రం: గ్రామస్తులతో కలిసి టీడీపీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి భీమనేని చిట్టిబాబునాయుడు కూడా కావడితో తిరుత్తణికి బయల్దేరారు.

నగరి: మండలంలోని అన్ని గ్రామాల నుంచి కూడా భక్తులు కావళ్ల తీసుకుని తిరుత్తణికి బయల్దేరారు.

గుడిపాల: మండలంలోని భక్తులు కావళ్లను కందగిరికొండ, అడవిచేను, చిత్తపారల్లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలకు తీసుకెళ్లి సమర్పించారు.

విద్యార్థులకు నగదు బహుమతులు



త్యాగరాజన్ దంపతులను సన్మానిస్తున్న మహిళా విభాగం నేతలు

చిత్తూరు అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): టెన్త్, ఇంటర్, డిగ్రీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు శుక్రవారం చిత్తూరు మొదలియార్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నగదు బహుమతులు ప్రదానం చేశారు. పిళ్లారిగుడి వీధిలోని మొదలియార్ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ సీఎంటీ త్యాగరాజన్ దంపతులు హాజరయ్యారు. వీరి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేయించారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ సంఘం నేతలు గణేష్, బాలాజి, వెంకటేశన్, గోపి, దండపాణి లతో పాటు మహిళా విభాగం నేతలు లత, జయంతి, సుధా తదితరులు పాల్గొన్నారు.

ఆనందగిరి ఆలయానికి వరసిద్ధుడి పట్టువస్త్రాల సమర్పణ


పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే మురళీ మోహన్, ఈవో పెంచలకిషోర్

ఐరాల(కాణిపాకం), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పాకాలలోని వళ్లీ దేవయాని సమేత సుబ్రహ్మణ్యస్వామి (ఆనందగిరి) ఆలయానికి శుక్రవారం వరసిద్ధుడి ఆలయం తరఫున పట్టువస్త్రాలను పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ దంపతులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుమారుడు వినీల్ దంపతులు, ఈవో పెంచలకిషోర్ సమర్పించారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఏటా పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఐరాల జడ్పీటీసీ సుచిత్ర, వరసిద్ధుడి ఆలయ మాజీ చైర్మన్ మణినాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'పులివెందుల ఇక టీడీపీ అడ్డా'

గుడిపాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పులివెందుల ఇక టీడీపీ అడ్డా అని జీజేఎం ట్రస్టు నిర్వాహకుడు చెన్నకేశవులనాయుడు, టీడీపీ సీనియర్ నేత బాలాజీనాయుడు అన్నారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. పులివెందులలో గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించలేదని విమర్శించారు. సీఎం చంద్రబాబు పాలనలో తొలిసారిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి.. టీడీపీ విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. వైసీసీకి వారిపై విరక్తితో కనీసం వారికి డిపాజిట్లు కూడా దక్కలేదన్నారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, కిట్టు, మురళినాయుడు,రవినాయుడు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పేరుతో మొక్క నాటండి

సామాజిక వన విభాగం డీఎఫ్‌వో జ్ఞానప్రకాశం

చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్క నాటాలని సామాజిక వన విభాగం డీఎఫ్‌వో జ్ఞానప్రకాశం పిలుపునిచ్చారు. శుక్రవారం పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకలకు హాజరైన అధికారులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మొక్కలను ఉచితంగా అందజేశారు. డీఎఫ్‌వో మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలతో మొక్కలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి చంద్రహాస్, సిబ్బంది పాల్గొన్నారు.


మొక్కలు పంపిణీ చేస్తున్న సామాజిక అటవీ విభాగం అధికారులు

సంక్షిప్తంగా..

లక్ష్మీదేవికి అభిషేకం



వెదురుకుప్పం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరంలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. టెంపుల్ ఇన్‌స్పెక్టరు సురేష్‌కుమార్, షరాబు సురేష్‌బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆరిమాని గంగమ్మకు పూజలు

శ్రీరంగరాజపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఆరిమాని గంగమ్మకు శుక్రవారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కోశాధికారి మురళి పూజలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. టీడీపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కె.ఎం.రవి, లోకనాథం, వెంకటరమణ, డిల్లి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

నగరి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి):స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలిండియా తౌహిద్ జమాత్, చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి వారు సంయుక్తంగా బస్టాండు ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 51 మంది రక్తదానం చేశారు. వీరందరికీ మొక్కలను బహుమతిగా అందజేశారు. మొక్కను నాటి పరిరక్షించాల్సిందిగా కోరారు.

భక్తులకు అన్నదానం

గుడిపాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గట్రాళ్లమిట్టలోని సప్తకనికలమ్మకు కర్ణీకర్ కులస్తులు శుక్రవారం పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. నిర్వాహకులు నిరంజన్‌బాబు, రమేష్, ఆనందపిళ్లై, రవిశేఖర్, కమిటీ సభ్యులు, దాతలు పాల్గొన్నారు.